News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :261 | ఖమ్మం | మంగళవారం, నవంబర్ 5, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఆస్తులెన్ని.. అప్పులెన్ని?

ఐదేళ్లలో సంక్షేమ పథకాలేమైనా పొందారా..
ఇంట్లో ఎవరైనా విదేశాలకు వెళ్లారా..
ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా..
మొత్తం 75 ప్రశ్నలతో సమాచార సేకరణ
రేపటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే



మీకున్న ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో గణకులు వివరాలను అడుగుతారు. ఈ మేరకు రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. సర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి మొత్తం 56 ప్రధాన ప్రశ్నలు వేస్తారు. వాటిలో కొన్నింటికి ఉప ప్రశ్నలు వేసి ప్రతి కుటుంబం నుంచి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వం గణకులకు నిర్దేశించింది. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో

వివరాలు 2లో..



బర్త్ డే రోజే పాదయాత్ర

ఈ నెల 8న సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు. అదే రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర చేయనున్నారు. కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. హెలికాప్టర్ లో సీఎం యాదగిరి గుట్టకు చేరుకుంటారని తెలుస్తోంది. ఇందుకోసం చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. హెలిప్యాడ్ ను కూడా సిద్ధం చేశారు. స్వామివారిని దర్శనం చేసుకున్న అనంతరం రోడ్డు మార్గం గుండా వలిగొండ మండలం సంగెం గ్రామానికి చేరుకొని పాదయాత్ర ప్రారంభిస్తారని సమాచారం. వలిగొండ%-%బీబీనగర్ మధ్య దాదాపు ఆరు కిలోమీటర్ల మేర సీఎం పాదయాత్ర సాగనుంది.

# 8న ముఖ్యమంత్రి పాదయాత్ర!

## మూసీ వెంట నడవనున్న సీఎం రేవంత్ రెడ్డి

మూసీ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 8న పాదయాత్ర చేయనున్నారు. వలిగొండ – బీబీనగర్ మధ్య ఆరు కిలోమీటర్ల మేర మూసీ వెంట నడుస్తూ అక్కడి కాలుష్యం పరిస్థితిని ప్రజలకు వివరించనున్నారు. మూసీ పునరుజ్జీవాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇందు కోసం ఇటీవలే మంత్రులు పొంగులేటి, పొన్నం, భువనగిరి

వివరాలు 2లో..

- బీబీనగర్ - వలిగొండ మధ్య 6 కి.మీ నడక
- కాలుష్య పరిస్థితిని ప్రజలకు చెప్పేందుకే
- స్థానిక లీడర్ల కోరిక మేరకు నిర్ణయం.. రూట్ మ్యాప్
- యాదాద్రి దర్శనం తర్వాత వలిగొండ మండలం సంగెం గ్రామానికి సీఎం



# 400 మందితో ఇంటరాక్షన్

## కులగణనపై చర్చకు రాహుల్



ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బోయిన్ పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో మేధావులతో జరిగే సమావేశంలో పాల్గొంటా రు. దాదాపు 400 మంది వివిధ వర్గాల వారితో ఇంటరాక్ట్ అవుతారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో కులగణన ఈ నెల 6 నుంచి ప్రారంభమవుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వివిధ వర్గాలతో ఇంటరాక్ట్ అయ్యేందుకు రాహుల్

వివరాలు 2లో..

# హైడ్రా చొరవ భేష్..

## రంగనాథ్‌తో పర్యావరణవేత్త పురుషోత్తమ్ రెడ్డి

గొలుసుకట్టు చెరువులు, కా లువల పరిరక్షణపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పర్యావరణవేత్త పురుషోత్తమ్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా చొరవను ప్రముఖ ప ర్యావరణ వేత్త పురుషోత్తం రెడ్డి అభినందించారు.

వివరాలు 2లో..



# చదువును నిర్లక్ష్యం చేయవద్దు...

## గంజాయి, డ్రగ్స్ వంటివి పెను ప్రమాదం



- గత పదేళ్లలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్న ముఖ్యమంత్రి
- త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామన్న సీఎం
- రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలతో ఉద్రేకానికి లోను కావొద్దని హితవు

వివరాలు 2లో..

# 2029 నాటికి అర్హులందరికీ ఇళ్లు

రాష్ట్రంలో 2029 నాటికి అర్హులైన అందరికీ ఇళ్లు నిర్మించే లక్ష్యంతో పని చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పీఎంఏవై 2.0 పథకం ప్రారంభానికి కేంద్రంతో ఎంవోయూ కుదుర్చుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయంలో గృహ నిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటయ్యాక పీఎంఏవై అర్బన్ కింద 58,578 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణం కింద 17,197 ఇళ్లు నిర్మించినట్లు అధికారులు సీఎంకు వివరించారు. లక్ష ఇళ్లు డిసెంబరు నాటికి పూర్తవుతాయని, లబ్ధిదారులకు ఇంటి తాళాలు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. 2026 నాటికి మరో 7.60 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

వివరాలు 2లో..



# డిసెంబరు చివరినాటికి అమరావతి పనులకు టెండర్లు

- రూ.38 వేల కోట్లతో అమరావతి పనులకు టెండర్లు
- చీఫ్ ఇంజినీర్ల కమిటీ నివేదిక ఆధారంగా కార్యాచరణ
- ఐదు బెస్ట్ సిటీల్లో ఒకటిగా అమరావతిని నిర్మిస్తామన్న నారాయణ

రాష్ట్ర రాజధాని అమరావతి నగరంలో వివిధ అభివృద్ధి పనుల కోసం టెండర్లు పిలుస్తున్నామని ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి పి.నారా యణ వెల్లడించారు. అసెంబ్లీ భవనా లు, రోడ్లు, అధికా రుల భవనా లు, హైకోర్టు భవనాలు, జడ్జిలు, మంత్రు ల బంగ్లాలకు సంబం ధించి రూ.38 వేల కోట్లతో టెండర్లకు సంబంధించిన కార్యాచరణ మొదలైందని తెలిపారు.



వివరాలు 2లో..

# ఏపీ టెట్ ఫలితాల విడుదల.. అర్హత సాధించిన అభ్యర్థులకు లోకేశ్ శుభాకాంక్షలు

- టెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి లోకేశ్
- అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్
- 1,87,256 మంది అభ్యర్థుల ఉత్తీర్ణత
- త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తామన్న లోకేశ్

వివరాలు 2లో..



# సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవరం లేదు

- మాజీ సర్పంచ్‌ల బకాయిలపై ప్రకటన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- వారి బకాయిలకు ప్రభుత్వమే గ్యారెంటీ అని హామీ
- మార్చి లోపు బకాయిలు చెల్లిస్తామన్న మంత్రి

వివరాలు 2లో..



# ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు...




- అసెంబ్లీ, మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్
- ఈ సమావేశాల్లోనే బడ్జెట్ ప్రవేశపెట్టనున్న కూటమి ప్రభుత్వం
- పలు చట్ట సవరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం

ఏపీ అసెంబ్లీ సమావేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఏపీ అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల నోటిఫికేషన్ జారీ చేశారు. నవంబరు 11 నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు జరగనున్నాయి. కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం

వివరాలు 2లో..

# సీఎం ఇచ్చిన హామీలకే విలువ లేకుండా పోయింది

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బండి సంజయ్ తీవ్ర విమర్శలు

- ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్లయిందన్న సంజయ్
- దక్షిణాదికి అన్యాయమంటూ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజం

వివరాలు 2లో..



# 8న సీఎం రేవంత్ పాదయాత్ర

- మొదటి పేజి తరువాయి
ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, హైదరాబాద్ నగర్ మేయర్ తో కూడా పలువురు ప్రజాప్రతినిధులతో కూడిన బృందాన్నిసియోల్ పంపారు. అక్కడ సిటీ మధ్యలో ప్రవహించే నదిని ఎలా పునరుద్ధరించారో చూసి అధ్యయనం చేసి వచ్చింది.
తొలి దఫాలో 21 కిలోమీటర్ల మేర మూసీ నదిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతగిరి కొండల్లో పుట్టిన మూసీ నది.. హైదరాబాద్ లోని మురికి నీరు, ఫ్యాక్టరీల వ్యర్థాలను కలుపుకొని అధ్వాన స్థితిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. కాలుష్యంతో కూడిన ఆ నీటి కారణంగా పరీవాహక ప్రాంతంలో పంటలు కూడా పండని దుస్థితి ఏర్పడిందని పలుమార్లు సీఎం చెప్పారు.
పశువుల పాలు కూడా ఎర్రగా వస్తున్నాయని స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న రాజకీయ విమర్శలను తిప్పికొట్టేందుకు, ప్రజలకు వాస్తవ పరిస్థితిని, ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విడమర్చి చెప్పేందుకు సీఎం సిద్ధమయ్యారు. మూసీ పునరుద్ధరణ తర్వాత మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకొచ్చి
నింపి స్వచ్ఛమైన నీటిని నదిలో పారించాలనే తలంపుతో ఉన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మూసీ పునరుజ్జీవం ఆవశ్యకతను ప్రజలకు వివరించేందుకు ఈ నెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ బాట పట్టనున్నారు.

# ఆస్తులెన్ని.. అప్పులెన్ని?

- మొదటి పేజి తరువాయి
పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి లేదా ఉద్యోగ వివరాలను సేకరిస్తారు.

**విదేశాలకు వెళ్తే ప్రత్యేక కోడ్..**

కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏ కారణంతో వెళ్లారనేది కూడా చెప్పాలి. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించినట్లు తెలుస్తోంది.

**అప్పులు.. ఆస్తులపై..**

ప్రజలు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు అడుగుతారు. గత ఐదేళ్లలో ఏమైనా అప్పులు తీసుకున్నారా.. ఎందుకు తీసుకున్నారు.. ఎక్కడి నుంచి రుణం పొందారు.. అనే ప్రశ్నలను ప్రతి కుటుంబాన్ని అడగాలని నిర్ణయించారు. బ్యాంకులు, స్వయంసహాయక సంఘాల నుంచే కాకుండా వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్నారా అనే వివరాలను కూడా చెప్పాలి. కుటుంబ సభ్యులందరి స్థిర, చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. చరాస్తుల వివరాలను వేర్వేరుగా నమోదు చేస్తారు. వీటిలో బైకు, స్కూటర్, సొంత అవసరాలకు వాడే కారు, కిరాయికి తిప్పుతున్న కారు వంటివి ఉన్నాయా? వాషింగ్ మిషన్, ఫ్రిజ్, ఏసీ, టీవీ, స్మార్ట్‌ఫోన్ ఇలా మొత్తం 18 రకాల చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ కలిపి ఇవన్నీ ఎన్ని ఉన్నాయి.. వాటి విలువ ఎంత అనేది తెలపాలి.

మీ ఇల్లు ఎన్ని గజాల్లో.. ఏ ప్రాంతంలో ఉంది? ఇంటిలో ఉన్న మొత్తం గదులెన్ని.. బాత్‌రూం, మరుగుదొడ్డి ఉన్నాయా ఇలాంటి వివరాలన్నీ చెప్పాలి. మీకు ఎంత భూమి, ఎన్ని ఎకరాల్లో ఉంది.. అది పట్టా భూమా? లేదా ప్రభుత్వం ఇచ్చిన ఎసైన్డ్ లేదా పట్టాలేని అటవీ భూమా.. వంటి వివరాలు కూడా సేకరిస్తారు.

గత ఐదేళ్లలో ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారా? ఆ పథకాల పేర్లు ఏమిటి? వంటి వివరాలు సేకరిస్తారు.

**ఎవరైనా ఎన్నికయ్యారా?**

కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఎన్నికైతే రిజర్వేషన్‌లోనా, ఎన్ని పర్యాయాలు అనేది చెప్పాలి. రాష్ట్రపతి, ప్రధాని తప్ప మిగతా ఏ హోదాలో ప్రజాప్రతినిధిగా పనిచేసినా వివరాలు చెప్పాలి. వార్డు సభ్యుడి నుంచి కేంద్రమంత్రి, గవర్నర్, సీఎం దాకా ఏ పదవి పొందినా సరే నమోదు చేయించాలి.

**సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక..**

రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) చేయడానికి శాసనసభ తీర్మానం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అవసరమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు మెరుగుపరిచేందుకు, అన్నివర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపింది. ఈ సర్వేకు ప్రణాళికశాఖ నోడల్ విభాగంగా వ్యవహరిస్తోంది.
జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ సర్వే జరగనుంది. జిల్లా, మండల నోడల్ అధికారులు.. ఎన్యూమరేషన్ బ్లాక్(ఈబీ)ల గుర్తింపు, గణకుల నియామకం, ఇళ్ల జాబితా, డేటా ఎంట్రీతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సి ఉంటుంది. సెన్సెస్ డైరెక్టరేట్ నుంచి ఈబీ మ్యాపులు తీసుకోవడం, లేనిప్రాంతాల్లో కొత్తవాటిని రూపొందించాల్సి ఉంటుంది.దాదాపు 80 వేల మంది ఉద్యోగులు సర్వేలో పాల్గొంటారు. వీరిలో విద్యాశాఖ నుంచి 48,229 మంది ఉంటారు. ఉపాధ్యాయులే కాకుండా ఇతర కేటగిరీల ఉద్యోగులను సైతం వీలును బట్టి సర్వేకు వినియోగిస్తారు. సర్వే చేయడానికి ఇళ్లను ఈబీలుగా విభజిస్తారు. ఒక గ్రామంలో కనీసం 175 కుటుంబాలుంటే మొత్తంగా దాన్ని ఒకే ఈబీగా నిర్ణయించి ఒక గణకుడికి అప్పగిస్తారు. అంతకన్నా ఎక్కువ కుటుంబాలుంటే వాటిని చిన్న యూనిట్లుగా.. కనీసం ఒక్కో ఈబీలో 150 ఇళ్లు ఉండేలా విభజించి గణకులను నియమించి సర్వేను సకాలంలో పూర్తిచేస్తారు. ఈ నెలాఖరుకల్లా సర్వే పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ఇంటిగోడపై స్టిక్కర్..**

సర్వే సమయంలో గణకులు కుటుంబాల నుంచి స్పష్టమైన సమాచారాన్ని తీసుకోవాలి. ప్రతి ఇంట్లో నివసించే కుటుంబసభ్యుల సంఖ్య తీసుకోవాలి. సర్వే ఫారంలో ఇంటి నంబరు, యజమాని పేరు వంటి వివరాలు నమోదు చేయాలి. సర్వే పూర్తయిన ఇంటిగోడపై స్టిక్కర్ అతికించాలి.
సర్వే చేసిన తర్వాత ఫారాల్లో నమోదు చేసిన వివరాలను కంప్యూటర్లో నిక్షిప్తం చేయాలి. ఈ ప్రక్రియ చాలా కీలకం. డేటాఎంట్రీ సమర్థంగా నిర్వహిస్తేనే విశ్లేషణ కచ్చితత్వం సాధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రణాళికశాఖ జిల్లా, మండలాల్లో అవసరమైన డేటాఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి, వారికి శిక్షణ పూర్తిచేసింది. ప్రతిరోజూ గణకులు తీసుకువచ్చిన వివరాల్ని నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఆపరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను సూపర్‌వైజర్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు.

**సమాచార గోప్యత..**

సర్వే సమయంలో కుటుంబం నుంచి తీసుకున్న సమాచారం విషయంలో గోప్యత పాటించాలని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయాన్ని గణకులు ముందుగానే యజమానికి వివరిస్తారు. ఎక్కడా ఈ సమాచారం బయటపెట్టరని హామీ ఇస్తారు. ఫారంలోని వివరాలన్నీ నింపిన తర్వాత వాటిని జాగ్రత్తగా భద్రపరుస్తారు. గణకులు వివరాలను డేటాఎంట్రీ కేంద్రంలోని ఆపరేటర్‌కు ఇచ్చి వాటిని పూర్తిచేయిస్తారు. ఆ సమయంలోనూ ఫారాలను గోప్యంగా ఉంచడంతో పాటు ఆ డేటాను ఇతరులతో పంచుకోకుండా జాగ్రత్త వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. రోజువారీ నిర్వహించిన సర్వే వివరాలు, పురోగతిని సాయంత్రం 6 గంటల్లోపు ప్రణాళికశాఖకు పంపించాలి.

# చదువును నిర్లక్ష్యం చేయవద్దు...

విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయవద్దని... గంజాయి, డ్రగ్స్ వంటివి పెను ప్రమాదకరమని గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు విద్యార్థులతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత పదేళ్లలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజాప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులను తీసుకువస్తుందని వెల్లడించారు.
స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు.
త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. చదువుకు దూరంగా ఉంటున్న విద్యార్థులను యువజన సంఘాలు పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. స్కూల్స్, కాలేజీల్లో డ్రాపవుట్స్ సంఖ్య తగ్గాలన్నారు. యువత దీనిని బాధ్యతగా తీసుకోవాలన్నారు.
గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాల బారిన పడవద్దని విద్యార్థులకు, యువతకు ఆయన సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి తప్ప... కొన్ని రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలతో ఉద్రేకానికి లోను కావొద్దన్నారు.
విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక స్పృహ కూడా అవసరమన్నారు. చదువుకున్న వారు ప్రయోజకులు అవుతారని... అయితే దానికి తోడు సామాజిక స్పృహ ఉంటే సేవ చేసి హీరోలుగా మారుతారన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికలపై మరోసారి స్పందించిన సీనియర్ నేత జీవన్ రెడ్డి





కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి తాము, కార్యకర్తలం ఎంతో కష్టపడితే ఇప్పుడు నోటికాడి పళ్లెం లాక్కున్నట్లుగా తమ పరిస్థితి మారిందని సీనియర్ కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చేరే ఎమ్మెల్యేల కోసం పాతవారిని పక్కన పెట్టడం సరికాదని పార్టీ పెద్దలకు సూచించారు. తాము ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉండి... ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామన్నారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు పదేళ్లు సర్వశక్తులు ఒడ్డారన్నారు.

**ముఖ్యమంత్రికి జీవన్ రెడ్డి లేఖ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిషన్‌పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సీఎంకు లేఖ రాశారు. హైకోర్టు సూచనలకు అనుగుణంగా ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అంశాలపై సేకరించిన అంశాలు బీసీలకు ఎంతగానో ఉయోగపడతాయన్నారు.

# ఐపీఎల్ తరహాలోనే ఏపీఎల్

గ్రామీణ క్రీడాకా రులను ప్రోత్సహిం చేందుకు ఐపీఎల్ తరహాలో ఏపీఎల్ నిర్వహిస్తామని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్) అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రికెట్ ఆటగాళ్ల వెలికితీతకు కృషి చేస్తున్న ట్లు చెప్పారు. అతి త్వరలో మూల పాడు క్రికెట్ స్టేడియంలోని రెండో గ్రౌండ్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మూలపాడులో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ నిర్మాణానికి
ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఇక్కడి మైదా నాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఏసీఏ తరఫున మూలపాడులో ఏడాదిలోపు క్రికెట్ అకాడమీ వస్తుందని చెప్పారు. మూలపాడుకు అన్నీ అనుకూలిస్తే గోల్ఫ్ కోర్స్ వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో మూలపాడు, మంగళగిరిలో రెండు క్రికెట్ స్టేడియాలు ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఈ రెండు స్టేడియాలను ఏడాదిలోపు అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని కేశినేని చిన్ని చెప్పుకొచ్చారు.

## 2029 నాటికి అర్హులందరికీ ఇళ్లు

- మొదటి పేజి తరువాయి
డ్రోన్ల ద్వారా ఇళ్ల నిర్మాణ నాణ్యత, కొలతలు తీసుకునేందుకు గృహనిర్మాణ శాఖ పైలట్ ప్రాజెక్టు చేపట్టిందని అధికారులు వివరించారు. ఇదే సాంకేతికతను పెద్ద లేఅవుట్లలో కూడా వినియోగించాలని సీఎం సూచించారు. ఆయా శాఖల సమన్వయంతో అన్ని లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. 597 మందిని డిప్యుటేషన్ ద్వారా గృహ నిర్మాణ శాఖలోకి తీసుకునేందుకు సీఎం అంగీకారం తెలిపారు.

# ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు...

- మొదటి పేజి తరువాయి
ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. అంతేగాకుండా, పలు చట్ట సవరణ బిల్లులు కూడా ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాత్కాలిక ప్రాతిపదికన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బడ్జెట్ కాలపరిమితి ఈ నెలాఖరుతో ముగియనుండగా, తాజా అసెంబ్లీ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్ తీసుకురానున్నారు.

# సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవరం లేదు

మాజీ సర్పంచ్‌ల బకాయిలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి బకాయిలకు ప్రభుత్వమే గ్యారెంటీ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాజీ సర్పంచ్‌లు రాజకీయ పార్టీల ఉచ్చులో పడవద్దని సూచించారు.సర్పంచ్‌లకు వచ్చే మార్చిలోపు బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని... కానీ, ఆనాడు సర్పంచ్ ల ఆత్మహత్యలకు కారణమైన వారే ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. భారీ వర్షాల కారణంగా వరదలు వచ్చినప్పుడు మన వద్ద రూ.10 వేల కోట్ల నష్టం సంభవిస్తే... కేంద్రం కేవలం రూ.400 కోట్లే ఇచ్చిందన్నారు.

# 400 మందితో ఇంటరాక్షన్

- మొదటి పేజి తరువాయి
రాష్ట్రానికి వస్తున్నారు. కులగణన వాస్తవ పరిస్థితులపై మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలతో భేటీ అవుతారు.
ట్రాన్స్ జెండర్లు, మహిళలతోనూ ముచ్చటిస్తారు. కులగణన ఎలా చేయాలనే అంశాలపై వారితో చర్చిస్తారు. సాయంత్రం 4.45 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు బోయిన్ పల్లి బయల్దేరుతారు. 5.20 గంటలకు అక్కడికి చేరుకొని 5.30 గంటల నుంచి 6.30 వరకు ష్ట్రంలో అమలు చేయనున్న కుల గణనపై వివిధ వర్గాల, వివిధ రంగాల వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. 7.10 లకు బేగంపేటకు చేరుకొని ఢిల్లీ బయల్దేరి వెళ్తారు.

# హైడ్రా చొరవ భేష్..

- మొదటి పేజి తరువాయి
పీసీబీ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సహకారంతో హైడ్రా లక్ష్యాలు చేరుకోవడం సులభమని పురుషోత్తం రెడ్డి అభిప్రాయపడ్డారు. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యల గురించి హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు. చెరువుల పరిరక్షణే కాదు.. కాలుష్య కారణాల పైనా దృష్టి పెట్టాలన్న పురుషోత్తమ్ రెడ్డి సూచించారు.వర్షపు నీటి పరిరక్షణ, నీటితో నిండిన చెరువులు, భూగర్భ జలాలు, భూమి పొడిగా మారకుండా.. భూమి కాలుష్యమయం అవకుండా హైడ్రా కాపాడాలని ప్రొఫెసర్ సూచించారు. జహీరాబాద్ దగ్గరలోని కొహిర్ మండలం గొట్టిగారిపల్లెలో చెరువులను పరిరక్షించుకునే విధానం బాగా జరిగిందని, ఎలాంటి నీటి వనరులు లేని గ్రామంలో ఇప్పుడు మూడు పంటలు పండిస్తున్నారని, చెరువుల పరిరక్షణ తీరును పరిశీలించాలని పురుషోత్తమ్ రెడ్డి సూచించారు.

# సీఎం ఇచ్చిన హామీలకే విలువ లేకుండా పోయింది

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకే విలువ లేకుండా పోయిందని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ విమర్శించారు. అమెరికాకు చెందిన ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ ఎన్నారై నేతలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తెలంగాణలో ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్లుగా తయారయిందన్నారు. చాలా తక్కువ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. దక్షిణాదికి అన్యాయం అంటూ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. హామీల అమలులో మీడియా ప్రచారం తప్ప ప్రజలకు చేసిందైతే ఏమీ లేదన్నారు. తెలంగాణలో మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ దుర్మార్గమన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు అప్పులపాలు కావడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కారణమని ఆరోపించారు. అధికారంలోకి రాగానే బిల్లులు చెల్లిస్తామన్న కాంగ్రెస్... ఇప్పుడు మాట తప్పడం సరికాదన్నారు. ఏడాదికాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూడటం దారుణమన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు మాజీ సర్పంచ్‌ల ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు.తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందని... ఆ పార్టీకి క్యాడర్ కూడా లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాము వచ్చాక ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. హిందూ ధర్మం, ప్రజల ఆలోచనకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఎన్నారైలకు సూచించారు.

# డిసెంబరు చివరినాటికి అమరావతి పనులకు టెండర్లు

- మొదటి పేజి తరువాయి
జులై 24న చీఫ్ ఇంజినీర్లతో టెక్నికల్ కమిటీ ఏర్పాటు చేశామని, రాజధాని పనులకు సంబంధించి చీఫ్ ఇంజినీర్ల కమిటీ అక్టోబరు 29న నివేదిక సమర్పించిందని చెప్పారు. ఇంజినీర్ల కమిటీ నివేదిక ప్రకారం సీఆర్డీఏ ముందుకు వెళుతుందని అన్నారు. ఈ క్రమంలో, డిసెంబరు చివరి నాటికి అమరావతికి సంబంధించి అన్ని టెండర్లు పిలవాలని ఆదేశించామని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని వెల్లడించారు. కాగా, రాజధాని నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు రూ.15 వేల కోట్ల రుణం ఇస్తుందని అన్నారు. నీరుకొండ, శాఖమూరు, కృష్ణాయపాలెం వద్ద రిజర్వాయర్ల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఉండవల్లి వద్ద 7,350 క్యూసెక్కుల సామర్థ్యంతో కూడిన వాటర్ పంపింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత వైసీపీ సర్కారు రాజధాని పేరిట మూడు ముక్కలాట ఆడిందని నారాయణ విమర్శించారు.
కానీ, కూటమి ప్రభుత్వం అమరావతిని ప్రపంచంలోని ఐదు అత్యుత్తమ నగరాల్లో ఒకటిగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

## ఏపీ టెట్ ఫలితాల విడుదల.. అర్హత సాధించిన అభ్యర్థులకు లోకేశ్ శుభాకాంక్షలు

ఏపీలో ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్ 2024) ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్ నిర్వహించారు. తాజాగా ఈ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. నిజానికి ఈ నెల 2నే ఫలితాలు విడుదల కావాల్సి ఉండగా తుది కీ వెల్లడిలో ఆలస్యం కారణంగా నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ఎక్స్ ద్వారా స్పందించారు. రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే
దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్‌లో నిర్వహించిన టెట్ -2024 ఫలితాలను ఈరోజు విడుదల చేసినట్టు పేర్కొన్నారు. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 3,68,661 మంది హాజరుకాగా, అందులో 1,87,256 ( 50.79 శాతం) మంది అర్హత సాధించినట్టు తెలిపారు. ఫలితాలను (https://cse.ap.gov.in) ద్వారా తెలుసుకోవచ్చన్నారు. నిరుద్యోగ టీచర్లకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు. టెట్ లో అర్హత సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రాచలం టౌన్ సేవాదళ్ అధ్యక్షుడిగా దేశ్ కార్తీక్.

● నియామక పత్రాలు అందజేసిన డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 04,**భద్రాచలం పట్టణ సేవాదళ్ అధ్యక్షుడిగా దేశ్ కార్తీక్ ను నియమిస్తూ ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య, నియామక పత్రాన్ని దేశ్ కార్తీక్ కు అందజేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓ సమావేశంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్, జిల్లా అధ్యక్షుడు కేశబోయిన నరసింహారావు సమక్షంలో దేశ్ కార్తీక్ కు పోదెం వీరయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సేవాదళ్ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన కార్తీక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను నాకు ఇచ్చిన రాష్ట్ర, జిల్లా, నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లి



కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో పూర్వవైభవం తీసుకొస్తానని తెలిపారు.

# ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో ఆర్టీసీ కార్గో పాయింట్ ను ప్రారంభించిన డిపో మేనేజర్ శ్యాంసుందర్

● మణుగూరు నుండి పంచారామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు



**సికె న్యూస్ పినపాక నియోజకవర్గం వర్గం నవంబర్ 4:**పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్డులో ఆర్టీసీ కార్గో పాయింట్ ను ప్రారంభించిన మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్. వివిధ ప్రాంతాల నుండి ఆర్టిసి కార్గో సర్వీస్ లు గ్రామ గ్రామానికి విస్తరించి డోర్ డెలివరీ చేయుటకు మీ ముందున్నామని తెలిపారు. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోపరుచుకోగలరని తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా పంచారామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మణుగూరు సురక్ష బస్టాండ్ నుండి ప్రతి ఆదివారం అనగా ఈనెల 3.10.17.24. తేదీలలో రాత్రి 8 గంటలకు 9 గంటలకు బస్సులు బయలు దేరుతాయన్నారు. పంచారామాలైన అమరావతి భీమవరం పాలకొల్లు ద్రాక్షారామం సామర్లకోట పుణ్యక్షేత్రాలను సోమవారం దర్శించుకొని తిరిగి మణుగూరు చేరుకుంటుందన్నారు. భక్తుల సౌకర్యార్థం సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దలకు రూ.1860 రూపాయలు పిల్లలకు రూ.960 రూపాయలుగా రాను పోను ప్రయాణానికిటికెట్ ధర నిర్ణయించడం జరిగిందన్నారు. అదేవిధంగా అన్నవరం వెళ్లే భక్తుల సౌకర్యార్థం డీలక్స్ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు
పెద్దలకురూ. 800 రూపాయలు పిల్లలకు రూ. 430 రూపాయలు టికెట్ గా ధర నిర్ణయించడం
జరరిగిందన్నారు. తక్కువ రవాణా చార్జీతొ ఆర్టీసీ కల్పించిన ఈ సదా అవకాశాన్ని భక్తులు వినియోగించుకొని పుణ్యక్షేత్ర ల ను సందర్శించి దైవ కృపకు పాత్రులు కాగలరని సూచించారు పూర్తి వివరాలకు 9959225963 అనే ఫోన్ నెంబర్ ను అని సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ పీవీ రెడ్డి, కార్గో టీం లీడర్ హరి వర్మ, రవి ఏజెంట్ జి ఎన్ మూర్తి పాల్గొన్నారు.

# రూ. 3 కోట్ల విలువ గంజాయి దహనం.

● భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో నిల్వగల 1186 కేజీల గంజాయిని దగ్ధం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 04,**
రూ.3 కోట్ల విలువ చేసే 1186 కిలోల గంజాయిని సోమవారం దహనం చేశారు. భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు కేసుల్లో పట్టుబ డిన గంజాయిని ఏ డబ్ల్యు ఎస్ కన్సటింగ్ లిమిటెడ్ గోపాల్ పేట్ తల్లెడ మండలంలోని దహన కేంద్రంలో గంజాయిని దగ్ధం చేయించారు.
ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టేంట్ కమిషనర్ గణేష్, భద్రాది కొత్తగూడెం ఎక్సైజ్ సూపరిండెంట్ జనాయ్య, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీమ్ ఉన్నీషా బేగం సమక్షంలో గంజాయిని దగ్ధం చేయించారు.
గంజాయిని దగ్ధం చేయించిన ఖమ్మం జి ల్లా ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.

# లయన్స్ క్లబ్ పటాన్చెరు వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల నల్తూరు విద్యార్థులకు టైఈ ,బెల్ట్,స్కూల్ బాడ్జ్ పంపిణీ చేసిన మాజీ జడ్పీటీసీ పటాన్చేరు శ్రీ మాదిరి జైపాల్




**సీకే న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గ/**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండలంలో నల్తూరు గ్రామపంచాయతీ పరిధిలో ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ పటాన్చెరు వారి ఆధ్వర్యంలో మాదిరి లయన్ జైపాల్ లయన్స్ క్లబ్ ఫౌండర్ మరియు మాజీ జడ్పిటిసి పటాన్చెరు సౌజన్యంతో ఎంపీయుపిఎస్ నల్తూర్ జిన్నారం మండలం సంగారెడ్డి జిల్లా లో లయన్స్ క్లబ్ పటాన్చెరువు అధ్యక్షులు శ్రీ ప్రక్ష్ రావు ,బుక్కినేని వెంకటేశ్వర్లు డిస్టిక్ చైర్మన్ , లయన్ పద్మమోహన్ రెడ్డి ,లయన్ అమరేందర్ రెడ్డి మాజీ అధ్యక్షులు లయన్స్ క్లబ్ పటాన్చెరు గారి సమక్షమున విద్యార్థులకు పాఠశాలలో కొరకు పాఠశాల విద్యార్థులందరికీ టైఈ ,బెల్ట్,స్కూల్ బాడ్జ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన విద్యార్థుల శ్రేయస్సు కొరకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. నల్తూర్ పాఠశాల వాతావరణం చాలా చక్కగా ఉందని.మేము దత్తత తీసుకోవడానికి సిద్ధం అని ప్రకటించారు....అదే విధంగా ఒక వారం లోపే పిల్లలందరికీ వారి సైజ్ తీసుకుని బూట్లు కూడా పంపిణీ చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో నల్తూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీ.నక్కిర్తి జనార్ధన్ . పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రాములు, టి శేషు కుమార్, మహమ్మద్ అబ్దుల్లా, దయాకర్ , మహమ్మద్ రఫీ, హేమలత పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.



– రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 04,**రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణా రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డీ సీ ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బూర్గంపాడు మండలంలోని లక్ష్మిపురం గ్రామంలోని అనుశ్రీ ఇండస్ట్రీస్ జిన్నింగ్ మిల్ లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని పినపాక శాసన సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్నదనీ, 2024-25 సం"లో పత్తి క్వింటాలుకు 7521 రూ"లు మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు చేస్తున్నదన్నారు. పత్తి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు.
పాయం ను సన్మానించిన కొత్వాల
ఈ సందర్భంగా పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను శాలువా తో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ వాసుదేవరావు, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, వై. వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, షేక్ . చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ఎన్యూమరేటర్లుగా బడిపంతులు

● మూడు వారాల పాటు పాఠశాలలకు ఒంటి పూటబడులు

**సీకే న్యూస్, పినపాక, నియోజవర్గం నవంబర్ 4,**ఎన్నికల్లో ఇచ్చిన హామీ, హైకోర్టు ఉత్తర్వుల మేరకు మొదట బీసీ కుల గణన మాత్రమే చేయాలని నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. తదుపరి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ, కుల సమాచార సేకరణ(సమగ్ర కుటుంబ సర్వే) కు శ్రీకారం చుట్టింది. ఈ సర్వేను నవంబర్ 6 నుంచి 30 వరకు చేపట్టనుంది . సర్వేకు ముందుగా పంచాయతీ సెక్రటరీలను, అంగన్వాడీ టీచర్ లను ఎన్యూమరేటర్లుగా ఉపయోగించుకోవాలనుకున్న ప్రభుత్వం హఠాత్తుగా నిర్ణయం మార్చుకొని అంగన్వాడీ టీచర్ల స్థానంలో ప్రభుత్వ, స్థానిక సంస్థల మరియు ఎయిడెడ్ ప్రాథమికపాఠశాలల ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది వీరికి రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చి నవంబర్ 6 నుంచి సర్వే చేపట్టనున్నట్టు తెలుస్తుంది. పినపాక మండల వ్యాప్తంగా 23 పంచాయితీలలో ఎస్జి టీచర్స్ -43 , ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు - 7, పంచాయతీ కార్యదర్సులు- 17. మొత్తం 67 మందిని ఎన్యూమరేటర్లుగా సమగ్ర కుటుంబ సర్వేచేయనున్నారు. ఉపాధిహామీ ఏపీవో, సీనియర్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, ఎంపీఎస్ఓ, ఎంపిఓ, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, నాయబ్ తహసీల్దార్ లు మొత్తం 8 మంది సూపర్ వైజర్ లుగా వ్యవహరించనున్నారు. మరో ఏడుగురు రిజర్వుడు సిబ్బంది ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు , ఇతర రంగాల రిజర్వేషన్లలో ఈ సమగ్ర కుటుంబ సర్వే ద్వారా మార్పులు, చేర్పులు జరగనున్నట్లు తెలుస్తుంది.

# రెసిడెన్షియల్ హెూటల్స్ ను తనిఖీ చేసిన న్యాయ మూర్తి జి.భానుమతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 04,** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం "బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన"క్యాంపెన్ లొ భాగంగ సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి స్థానిక కొత్తగూడెం లోని సూపర్ బజార్ ఏరియాలో ఉన్న రెసిడెన్షియన్స్ హెూటల్స్, లాడ్జిను ఆకస్మిక తనికి నిర్వహించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమాని పైన కేసును నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనికి లో కొత్తగూడెం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ షర్ఫుద్దీన్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# కొండపైన శివాలయంలో స్పటిక లింగానికి అభిషేకం.





స్వామివారి జోడు సేవ.

**సికే న్యూస్ నవంబర్ 4 యాదగిరిగుట్ట, (మధు )**
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో ఆలయంలో జరిగిన నిత్య పూజలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన శివాలయంలో నిత్య ఆరాధన పూజల అనంతరం పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామికి ప్రీతికరమైన సోమవారం ప్రత్యేకంగా అభిషేకం అర్చన రుద్ర హెూమం ఆలయ అర్చకులు నిర్వహించారు. సోమవారం సాయంత్రం శివపార్వతులకు జోడు సేవ ను వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహ రాములు, శ్రీనివాస శర్మ, ఆలయ సూపర్డెంట్ శంకర్ నాయక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# సైబర్ నేరాలు , డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో గ్రామ ప్రజలతో పోలీసులు మాట్లాడుతూ సైబర్ నేరాలపై మరియు డ్రగ్స్ పైనా అవగాహన కల్పించారు . అపరిచిత వ్యక్తులు గ్రామంలో తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు . యువత గ్రామ అభివృద్ధి కోసం పాటు పడాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు . సైబర్ నేరాగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే మీ యొక్క వివరాలు చెప్పొద్దూ అని సూచనలు చేశారు . పోలీస్ సిబ్బందికి గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సహకరించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యాకుబ్ , లక్ష్మణ్ , హుస్సేన్ , వెంకన్న , గ్రామ ప్రజలు , యువత , తదితరులు పాల్గొన్నారు .

# ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భద్రయ్య పదవి విరమణ



**సీకే న్యూస్ నవంబర్ 4 అనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** స్థానిక ధర్మసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో ఆఫీసు సబర్డినట్టుగా పనిచేసిన భద్రయ్య పదవీ విరమణ అభినందన సభ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు .దాదాపు నాలుగు దశాబ్దాల పాటు వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాలలో పనిచేసిన భద్రయ్య సేవలను ఉపాధ్యాయులు ,బంధుమిత్రులు కొనియాడారు .ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ పనిచేసిన ప్రతిచోట భద్రయ్య ఉపాధ్యాయులు విద్యార్థుల అవసరాలు తీర్చుటలో అలుపెరుగని శ్రమతో తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించారు అన్నారు భద్రయ్య బంధుమిత్రులు తనతో పని చేసిన సహా ఉద్యోగులు భద్రయ్యతో ఉన్న సాన్నిహిత్యాన్ని పంచుకొని ఘనంగా సన్మానించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవితా దేవి ,సురేష్ పద్మజ, రాజమ్మ ,కిరణ్మయి, రామకృష్ణ, ప్రసన్న ,సుధీర్ రెడ్డి ,విశ్రాంత ఉపాధ్యాయురాలు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత.

● కొండూరు భాస్కర్ సౌజన్యంతో. భాస్కర్ మెడికల్ షాప్ ఓనర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 4.**యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండల పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు ఎంఎస్ గౌడ్ మాతృమూర్తి అంజమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు, భాస్కర్ మెడికల్ షాప్ యజమాని కొండూరు భాస్కర్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గరిసె రవి, బత్తిని పాండు, గుండాల సాయి, గంజి ఉపేందర్, ప్రవీణ్, సోమేశ్ దుర్గయ్య, వెంకటేష్, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి రుణాలకు భీమ సౌకర్యాన్ని కల్పించి మహిళల కుటుంబాలకు భరోసా ఇవ్వాలి.



- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 04,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శ్రీనిధి రుణాలకు భీమ మరియు ప్రమాద భీమా కల్పించడం ద్వారా మహిళలకు భరోసా కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని సీసీలు, ఏపీఎంలు మరియు డీపీఎం లకు శ్రీనిధి రుణాల పై ప్రభుత్వం కల్పిస్తున్న జీవిత బీమా మరియు ప్రమాద బీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల దినప కలెక్టర్ విద్యాచందన తో కలిసి పాల్గొన్నారు. ముందుగా శ్రీనిధి జోనల్ మేనేజర్ పి శ్రీనివాసరావు శ్రీనిధి రుణాలపై బీమా నమోదు చేసుకోవాలి, భీమా నమోదుకు కావలసిన పత్రాలు, భీమ అనుమతులు తదితర వివరాలను సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ శ్రీనిధి మహిళా సంఘాలకు ఇచ్చే రుణాల పై బీమా సౌకర్యాన్ని కల్పించడం ఉపయోగకరమని అన్నారు. రుణాలు తీసుకున్న మహిళలకు ఏదైనా కారణములు చేత చనిపోయి నట్లయితే వారు తీసుకున్న రుణాలు ఇప్పటివరకు బ్యాంకు వారు వారి కుటుంబ సభ్యుల నుండి వసూలు చేసేవారని, దీని ద్వారా కుటుంబ సభ్యుల మీద ఆర్థిక భారం పడేదని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా పథకం ద్వారా ఆ రుణం మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. భీమా ద్వారా మహిళల కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుంది అన్నారు. దీనిపై అన్ని మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరు భీమా ను తీసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మహిళా సంఘాల కు కౌజు పిట్టల పెంపకం, బాతుల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం వంటి వాటిపై గ్రూపులుగా విభజించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఐటిఐ విద్యార్థుల ద్వారా కౌజు పిట్టల పెంపకానికి, తేనెటీగల పెంపకానికి అవసరమైన సామాగ్రి తయారు చేయవచ్చు అని తెలిపారు. మహిళా శక్తి యూనిట్లు బాతులు పెంపకం పై దిష్టి సారించాలని దాని ద్వారా అధిక ఆదాయం ఆర్జించవచ్చని తెలిపారు. జిల్లాలో మునగస్వాగు ద్వారా వచ్చే మునగ కాయలను మహిళా సంఘాలు కొనుగోలు చేసి వాటిని హైదరాబాద్ వంటి నగరాల్లో అమ్మడం ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు. మహిళా సంఘాలు తయారు చేసే ప్రతి వస్తువులు అమ్మకం కోసం ప్యాకింగ్ మరియు మహిళా సంఘం యొక్క లోగో ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ డి ఆర్ డి ఓ బి నీలయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్య నగర్ క్రాంతి పురం ఆదివాసి గ్రామాల్లో ప్రాథమిక పాఠశాల నిర్మించాలి.

- ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేత.
- మూల ఆదివాసి గిరిజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ఆంధ్రయ్యా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 04,** చర్ల మండలంలోని సుగంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆదివాసి గ్రామాలైన రాజయ్య నగర్ గ్రామం మరియు క్రాంతి పురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని మూల ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం అధికారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మూలా ఆదివాసి గిరిజన సంఘం డివిజన్ అధ్యక్షుడు 30 సంవత్సరాలుగా ఈ గ్రామం లో నివాసం ఉంటున్నామని అడివిని ఆధారం చేసుకొని బ్రతుకుతూ వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు ఈ రెండు గ్రామాల పరిధిలో బడికి వెళ్లడానికి అర్హత కలిగినటువంటి విద్యార్థులు సరిపడా ఉన్నారని అయినప్పటికీ కూడా ఇక్కడ ప్రాథమిక బడి ప్రభుత్వం నిర్మించలేదని అన్నారు. దాని కారణంగా ఇక్కడ విద్యార్థులు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇతర పంచాయతీ లోని బడికి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆ సందర్భంలో విద్యార్థులు అనేక రకాల ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు కుక్కలని ప్రధాన రహదారిపై జరిగే ప్రమాదాల ని మరియు పిల్లలు దారి తప్పిపోవడం లాంటి ప్రమాదాలు జరుగుతాయని జరిగే అవకాశం ఉందని అన్నారు ఈ భయం తోటే చదివించాలని కోరుకున్న తల్లిదండ్రులు బడికి పంపించడం లేదని దాని కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు కావున పెద్ద మనసు తోటి అధికారులు ఈ సమస్యని అర్థం చేసుకొని ఈ ఈ రెండు గ్రామాలలో కలిపి ఒక ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరారు లేనియెడల భవిష్యత్తులో ఆదివాసి విద్యార్థులకు బడిని చదువుని చేరువ చేయాలని పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాయమ్మ రమేష్ జములు తదితరులు పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 04,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నెల్లిపాక గ్రామంలో వ్యవసాయ మార్కెట్లో సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ... సీసీఐ కేంద్రాన్ని మీ అందరి సమక్షంలో ప్రారంభించు కోవడం చాలా సంతోషంగా ఉందని రైతు సోదరులకు 2024,25 సంవత్సరానికి సంబంధించి ప్రకటించిన మద్దతు ధర కింటాకు 7521/- రూపాయి కేటాయించడం జరిగిందని ఆ మద్దతు ధర పొందాలంటే సిసిఐ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా రైతులను ఎవరిని కూడా ఇబ్బంది పెట్టకుండా రైతును సంతోషంగా పండించి నటువంటి పత్తిని సిసిఐ కేంద్రం వారు ఒప్పుకునే విధంగా వెసులు పాటు ఉండాలని రైతుల పక్ష విపేక్షత చూపొద్దని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి పిఎసిఎస్ డైరెక్టర్ మరియు అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కని మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి,జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ నరేందర్, ఏడీఏ తాతారావు, ఏఓ సాయి శంతన్ కుమార్, ఎంపిడిఓ వరప్రసాద్, ఏంపీఓ ముత్యాలరావు, ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ఉపయోగకరంగా ఉచిత కరెంటు పథకం: ఎర్రి నరసింహారావు కిరణ్ కుమార్




**తల్లాడ, నవంబర్ 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** :నీళ్లు, నిధులు, నియామకాలు,అనే నినాదంతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత.తెలంగాణ రాష్ట్రంలో నియంత పరిపాలన కొనసాగుతున్న క్రమంలో, ప్రజల యొక్క అవసరాలని ఆలోచన విధానాన్ని సమస్యలను పరిగణలోకి తీసుకొని పెట్టినటువంటి ఉచిత కరెంటు పథకం ఎంతో గొప్పగా ఉందని ఈ సందర్భంగా వారు చెప్పుకొచ్చారు. మరియు ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లతో ప్రజలు ముందుకు వచ్చి చెప్పిన విధంగానే ఉచిత కరెంటు పథకం పేద ప్రజలకు కిందిస్థాయి వర్గాలకు చాలా మేలు చేస్తుందని. ఒకప్పుడు ఈ పథకం లేకపోతే 1500, నుంచి 2000 ,వరకు కరెంట్ బిల్లు కట్టలేక అనేక ఇబ్బందులు పడ్డ పరిస్థితి ఉన్నదని . వారు చెప్పడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పెట్టినటువంటి ఉచిత కరెంటు పథకం చాలా గొప్ప పథకం అని అన్నారు.

# నల్లగట్ల జయరాజు కుటుంబానికి అండగా ఉంటా..

- చిన్నారులకు దుప్పట్లు, ఆర్థిక సాయం అందించిన మోదుగు బాలకృష్ణ..

**తల్లాడ నవంబర్ 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన నల్లగట్ల జయరాజు కుటుంబానికి అండగా ఉంటానని బహుజన సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ అన్నారు. సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి చిన్నారులకు ఆర్థిక సాయం, దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ చిన్నారులకు చదువు నిమిత్తం అయ్యే ఖర్చులను తమ సేవా సమితి భరిస్తుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రతి నెల నిత్యవసర సరుకులను అందిస్తామని పేర్కొన్నారు. ఏ అవసరం వచ్చినా తన సహకారం ఉంటుందని అన్నారు. చిన్న వయసులోనే కుటుంబ పెద్ద మరణించడం బాధాకరమని, ఇటువంటి చిన్నారులను సేవా సంస్థలు ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, బహుజన సేవాసమితి సభ్యులు బోనాసి శ్రీనివాసరావు, రామారావు, మహిళలు పాల్గొన్నారు.



# ముగిసిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు.

- బాల బాలికల టీం ఛాంపియన్షిప్ హైదరాబాద్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 04,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆనందకై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న అండర్ 17 బాల బాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. టీం ఛాంపియన్షిప్ మరియు వ్యక్తిగత అంశాలలో జరిగిన ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. టీం ఛాంపియన్షిప్ విభాగంలో హైదరాబాద్ బాలబాలికల జట్లు అద్భుతమైన ప్రతిభను కనబరిచి టీం ఛాంపియన్లుగా నిలిచారు. ద్వితీయ స్థానంలో రంగారెడ్డి బాలబాలికల జట్లు నిలవగా బాలికల టీం ఛాంపియన్షిప్ లో తృతీయ స్థానాన్ని ఆతిద్య ఖమ్మం జట్టు నిలువగా, బాలుర విభాగంలో టీం ఛాంపియన్షిప్ విభాగంలో నిజామాబాద్ జట్టు తృతీయ స్థానాన్ని సాధించింది..

వ్యక్తిగత బాలుర సింగిల్స్ విభాగంలో హైదరాబాద్కు చెందిన జతిన్ దేవ్ ప్రథమ స్థానం సాధించగా తరుణ్ ద్వితీయ స్థానం సాధించాడు తృతీయ స్థానాన్ని రంగారెడ్డి కి చెందిన అరుష్ రెడ్డి సాధించాడు.

బాలికల వ్యక్తిగత సింగిల్స్ విభాగం లో హైదరాబాద్కు చెందిన శశిరిత ప్రథమ శ్రేష్టా రెడ్డి ద్వితీయ చైత్రారెడ్డి ద్వితీయ స్థానం సాధించారు సోమవారం రాత్రి జరిగిన ముగింపు సభకు ముఖ్యఅతిథిగా జిల్లా యువజన క్రీడల అధికారి ఎం పరంధామరెడ్డి విశిష్ట అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వరా చారి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీల పరిశీలకులు మామిడి సంతోష్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్ పామర్తి శ్రీనివాస్, సుధీర్, మంజుల, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన బాల బాలికల వివరాలులి.

బాలుర విభాగంలో హైదరాబాద్కు చెందిన జతిన్దేవ్,తరుణ్, దేవాన్ను సింగ్, రిషబ్ సింగ్ రంగారెడ్డికి చెందిన ఆరుష్ రెడ్డి... స్టాండ్ బైలుగా కార్తీక్ తేజ రంగారెడ్డి పి జ్వలిత్ ఖమ్మం ఎంపికయ్యారు. బాలికల విభాగంలో హైదరాబాద్కు చెందిన డి సుశ్రీత సి శ్రేష్ఠ రెడ్డి డి చైతరారెడ్డిలు ఎంపికవగా వై అవని రెడ్డి కరీంనగర్ సంగారెడ్డికి చెందిన సిరి చందన ఎంపికౌగా స్టాండ్ బైలుగా ఖమ్మం కు చెందిన నవ్య శ్రీ, ధరణి లు ఎంపికయ్యారు.

# గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి.

- ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 04,** వాతావరణం మార్పు వలన, ఉదయం పూట పొగ మంచు ప్రభావం వలన దట్టంగా పొగ మంచు ఏర్పడడంతో ఆశ్రమ పాఠశాల, గురుకుల లో పరిసరాలు కనపడక, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించే అవకాశం ఉన్నందున ఆశ్రమం పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులు ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున, వారు బయటికి రాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.

సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనుల పై వెళ్లి నందున వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్లో భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, మోటారు, బోరు ఇప్పించుట కొరకు, మారుమూల గిరిజన గ్రామాలలో త్రీఫేస్ కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయుట కొరకు, మారుమూల ప్రాంతాలలో ని చిన్నారులకు జిపిఎస్ పాఠశాల ఏర్పాటు కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి సబ్సిడీపై రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసుకొని మత్స్యకారుల సొసైటీ ఏర్పాటు కొరకు, పాఠశాలలో సీట్లు మార్పిడి కొరకు, ప్రభుత్వం, ప్రైవేటు రంగాలలో స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, మరియు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులు బాటు కల్పించుట కొరకు, అలాగే పోడు భూములకు పట్టాలు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు.

గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్లో నమోదు చేసి, విడతల వారీగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ డి సి పి రవీంద్రనాథ్,ఎస్ ఓ భాస్కరన్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి మనిధర్, మిషన్ భగీరథ ఎఈఈ నారాయణరావు, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, ఆర్ సి ఓ గురుకులం పర్యవేక్షకుడు నరేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌమ్య మరియు ప్రసాద్, భద్రమ్మ, జయరాజ్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ. 50 వేలు ఆర్థిక సహాయం.

- ఆర్థిక సహాయం అందించిన చికెన్ మార్కెట్ దుకాణదారులు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 04,**
భద్రాచలంలో ని కొత్త మార్కెట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ అవగాహన కార్యక్రమం నిర్వహించిన నేపథ్యంలో సోమవారం చికెన్ మార్కెట్ లోని దుకాణాదారులు సీసీ కెమెరాల ఏర్పాటుకు 50 వేలు ఎస్.ఐ మధు ప్రసాద్ కి అందించారు. ఈ నేపథ్యంలో ఎస్.ఐ మధు ప్రసాద్ చికెన్ మార్కెట్ దుకాణదారులను అభినందించారు.

# "నాయకుడే...ప్రజా సేవకుడై"

- ఆపదలో ఆపద్బాంధవుడిగా నిలిచిన "ఎమ్మెల్యే తెల్లం"
- మానవత్వానికి ప్రతీకగా క్షతగాత్రుడిని హాస్పిటల్ కి తరలింపు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 04,**
ములుగు రోడ్లో ప్రమాదపు శాత్తు ఓ అజ్ఞాన వ్యక్తి %ళి%యువకుడు%ి% ద్విచక్రవాహనం పై నుండి పడిపోయి ఎవరూ పట్టించుకోని స్థితిలో కొట్టు మిట్టాడుతుండగా... హైదరాబాద్ ప్రయాణము నిమిత్తము అటుగా వెళుతున్న భద్రాచలం శాసనసభ్యులు చలించి వెంటనే తన వాహనాన్ని ఆపి క్షతగాత్రుడిని మందలిస్తూ, వివరాలను సేకరించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి తానే స్వయంగా ఆంబులెన్స్ 'ని పిలిపించి సంబధిత వాజేడు వైద్యశాలకు దగ్గరుండి పంపిన ప్రజా వైద్యుడు... ప్రజా సేవకుడు శాసనసభ్యులు తెల్లం వెంకటరావు". . ఆ యువకుడి కుటుంబ సభ్యులు అందించారు.

# నెల్లిపాకలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు పాయం



**సి కె న్యూస్,, పినపాక నియోజకవర్గం నవంబర్ 4,**
పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలంలోని నెల్లిపాక గ్రామంలో శ్రీ శ్రీరామ కాటన్ మిల్ లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. అనంతరం రైతులు తెచ్చిన పత్తిలో తేమ శాతాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పత్తి వేసిన రైతులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు పత్తిలో తేమ శాతం బట్టి ధరలు నిర్ణయిస్తారు, సీసీఐ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు.

# యాదాద్రీశుడికి నిత్య పూజలు. స్వామివారి నిత్య రాబడి. రూ.24.55 లక్షలు





**సికే న్యూస్ నవంబర్ 4.యాదగిరిగుట్ట, (మధు )**
శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ వేదోక్తంగా అర్చకులు నిత్య పూజలను నిర్వహించారు. సోమవారం స్వామివారి దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో జరిగే సువర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం, వేద ఆశీర్వచనం, సాయంత్రం జరిగిన వెండి జోడు సేవలు, కొండకిందగల సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని మ్రొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన అనుబంధాలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. యాదగిరిగుట్ట ఆలయ అనుబంధ ఆలయమైన పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి నిత్య రాబడిలో భాగంగా సోమవారం రోజున స్వామివారి ఆదాయం రూ. 24,55,082, ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాందూరి శ్రీనివాసచార్యులు, కిరణ్ కుమార్ చార్యులు, ప్రశాంత్ కుమార్ చార్యులు, శ్రీనాథ్ చార్యులు, ఇన్చార్జ్ కృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ కార్యకర్త, ప్రజానాట్యమండలి కళాకారుడు తూముల రాజకుమార్ మృతి.

సందర్శించి సంతాపం తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య



**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 4,**
మణుగూరు మండలం విజయనగరం గ్రామ స్తులు మాజీ ప్రజానాట్యమండలి కళాకారులు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు తూముల రాజకుమార్ నిన్న సాయంత్రం ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.
విషయం తెలియగానే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, సిపిఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శి జంగం మోహన్రావు, దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, మాజీ ఎంపీటీసీ పాయం లక్ష్మయ్య, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ , యాకయ్య తదితరులు హాజరై ఎర్రజెండా కప్పి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజానాట్యమండలి కళాకారులుగా అనేక సంవత్సరాలు పని చేశారని, సిపిఐ పార్టీ కి కట్టుబడి పార్టీలోనే కొనసాగుతున్నారని ,వారి మరణం దురదృష్టకరమని వారు ఎక్కడున్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# యాదగిరిగుట్ట.. ట్రాక్టర్ పల్టీ.. వ్యక్తి మృతి



**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) నవంబర్ 4**
యాదగిరి గుట్ట ఘాట్ రోడ్ లో ట్రాక్టర్ పల్టీ పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. భువనగిరి మండలం మొత్తి రెడ్డి గూడెంకి చెందిన గజ్జి నరసింహ యాదవ్ వాటర్ ట్యాంక్ తో గార్డెన్ కు నీళ్లు పడుతుండగా ప్రమాదవశాత్తు బోల్తా పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులున్నారు.

# అయ్యప్ప స్వామి మాలాధారణ ప్రారంభం...



- కార్తీక మాసం పురస్కరించుకొని 90మంది స్వాములు దీక్ష స్వీకరణ...
- నేటి నుంచి అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభం...

**పెబ్బేరు నవంబర్04 (సి కే న్యూస్)**కార్తీక మాసం పురస్కరించుకొని వనపర్తి జిల్లా పెబ్బేరు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల కాల దీక్ష ప్రారంభమైంది. ఈ కార్తీకమాసంలో 90 మంది స్వాములు మాలాధారణ స్వీకరించారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఏటలాగే,
"కార్తీకమాసం మొదటి సోమవారం"నుంచి అయ్యప్ప స్వామి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆలయంలో నిర్వహిస్తూ,అన్నపూర్ణ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి,గురుస్వాముల చేతులు మీదుగా స్వాములకు అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మాట్లాడుతూ... కొత్తగా వేసిన స్వాములు అయ్యప్ప దీక్ష నియమాలు పాటించాలని,తెలియని నియమాలను గురుస్వాములతో తెలుసుకొని క్రమశిక్షణతో మెలుగుతూ,గురు స్వామికి అనుసంధానంలో ఉండాలని,ప్రతి చిన్న విషయం కూడా తెలుసుకోవాలని,కఠినమైన దీక్షను చేయాలని గురుస్వాములు తెలియజేశారు. ఈ కార్తీకమాసంలో ప్రారంభమైన అన్న ప్రసాద వితరణ జనవరి లో దర్శనమిచ్చు"మకర జ్యోతి" వరకు అయ్యప్ప స్వాములకు నిత్యం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. అలాగే దీక్ష నియమాలు తెలియజేస్తూ... కన్నెస్వామిగా ఉండే స్వామి నిత్యం స్వామి సేవలో ఉంటూ,స్వామి నామాన్ని జపిస్తూ మండల కాలం పాటు దీక్ష చేయాలని,కన్నె స్వామి సాక్షాత్తు అయ్యప్ప ప్రీతి అని గురుస్వాములు తెలియజేశారు. దసరా పండుగ నుంచి మండల కాలం పాటు ప్రారంభమైన దీక్ష నేటికీ 171 మంది అయ్యప్ప స్వామి దీక్షపరులయ్యారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే. ఈశ్వర్ (గురుస్వామి),పున్న.శ్రీనివాసులు, కర్నాటి శ్రీనివాస్ గౌడ్,మేకల.ఎల్లయ్య, మధు(మోకానికి),కె.వెంకట్రాములు, సత్యానంద రెడ్డి,మిర్చి.వెంకటేష్,దామోదర్,సత్యరెడ్డి,పండ్ల.రాజు,అనిల్ గౌడ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ ఎం వి ఎస్ ఆర్ ఎస్ వర్మ



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 4,**పినపాక పరిధి లోని పిపిసీ జానంపేట,పిపిసీ గోపాలరావుపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఎం వి ఎస్ ఆర్ ఎస్ వర్మ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రభుత్వం రైతులకు వరికి సరి అయిన గిట్టుబాటు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏడీవో తాతారావు మాట్లాడుతూ రైతులందరూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, దళారును ఆశ్రయించి మోసపోవద్దని అన్నారు. సన్న రకం ధాన్యానికి జీవో నెంబర్ 27 ప్రకారం 500 రూపాయల బోనస్ ఇవ్వబడును తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యనికి 2320 రూపాయలు, సాధారణ రకం 2300 ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది అన్నారు. ముఖ్యంగా రైతులు గమనించాల్సిన విషయం ప్రతి ఒక్క రైతు కన్నును స్కానర్ చేసి మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సీతారాములు, ఏవో వెంకటేశ్వరరావు, సంఘ సీఈవో కొంపెల్లి సునీల్, పటేల్ కామేష్ ,సంఘ సిబ్బంది గొలుసుల వెంకటేశ్వర్లు, అలవాలా నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం...

**వేలాదిమంది గిరిజనులతో సాంస్కృతి సంప్రదాయాలతో ప్రదర్శన...**

**హాజరవుతున్న వివిధ వామపక్ష పార్టీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన, ఉద్యోగ సంఘాల నేతలు...**

**భక్త రామదాసు కళాక్షేత్రాన్ని పరిశీలించిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు....**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనం నేడు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని, సమ్మేళనం జరుగు స్థలాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం , భూక్యా శ్రీనివాస్ నాయక్,సేవాలాల్ సేన రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్, గిరిజన సంఘం నగర నాయకులు దుంగ్రోత్ శంకర్ నాయక్,బోడ మోహన్ నాయక్,దారవత్ ప్రభాకర్ నాయక్ లు పరిశీలించారు, ఉదయం 10 గంటలకు ఏలియన్ గ్రౌండ్ నుండి గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో భారీ ప్రదర్శన ర్యాలీ ఉంటుందని వారు తెలిపారు. 11 గంటలకు భక్త రామదాసు కళాక్షేత్రంలో సమ్మేళనం జరుగుతుందని ఈ సమ్మేళనంలో గిరిజన, ఉద్యోగ సంఘాలు, గిరిజన ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు మేధావులు పాల్గొంటారని వారు తెలిపారు. సమ్మేళనం జయప్రదం కోసం అందరూ కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై అవగాహన -ఎంపీడీఓ రామకృష్ణ



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 4,**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించడానికి ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన శిక్షణను పొంది ఉండాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. సోమవారం పినపాక మండల కేంద్రంలో గల రైతు వేదిక సమావేశ మందిరం లో సామాజిక, ఆర్థిక, సర్వే నిర్వహణలో ట్రైనర్స్ నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ నవంబర్ 6నుండి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టబోతున్న సందర్భంగా సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది నిష్ణాతులు కావాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారా
ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, విద్య , ఉపాధి, రాజకీయ, కులాల వారిగా సర్వేలో వివరాలు నమోదులు చేయాలని తెలిపారు. నిర్వహణకు పదిమంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షణ చేసేందుకు ఒక సూపర్ వైజర్ ను నియమించడం జరిగిందని అన్నారు. గ్రామంలోని 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించనున్నట్లు తెలిపారు.ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో సూపర్ వైజర్స్ పది శాతం కచ్చితంగా తనిఖీ చేయాలని తెలిపారు.కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు.

ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్యను నిర్ధారించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించి (ఇంటి నంబరు, ఇంటి యజమాని పేరు వంటి వివరాలు) ఫారంలో నమోదు చేయాలని సూచించారు. సర్వే పూర్తి అయిన తదుపరి వివరాలు నింపిన స్టిక్కర్ ని ఇంటి గోడపై అతికించాలన్నారు. సర్వే నిర్వహణ ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు సర్వేలో ప్రజలతో గౌరవంగా, హుందాగా వ్యవహరించాలని తెలిపారు.
ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశంపై ప్రజలకి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. తయారు చేయబడిన ప్రశ్నావళిని ఉపయోగించి సమాచారాన్ని సేకరించాలని, ప్రతి ఇంటి నుండి స్పష్టత కల్గిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. సూపర్వైజర్ లు ఫీల్డ్ ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని, ఏదేని సందేహాలు వస్తే వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నమోదులో జిల్లా కోడ్, మండల కోడ్, ఎన్యూమరేషన్ నంబర్స్ కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లును ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో వీరభద్రస్వామి, ట్రైనర్లు, ఉపాధ్యాయులు,సెక్రటరీలు పాల్గొన్నారు

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**పెబ్బేరు నవంబర్04 (సి కే న్యూస్)**
చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన విషాకర సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..పెబ్బేరు పట్టణానికి చెందిన మత్స్యకారుడు మోడమోని రాజు సోమవారం పట్టణ సమీపంలో ఉన్న మహబూబ్ పాల్ చెరువులో కావలికారుగా ఉండేవాడు. మధ్యాహ్నం అన్నం తిని చెరువు దగ్గరకు వెళ్ళాడు.చేపలు పట్టడానికి దిగాడు. వల వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాళ్లకు వల చుట్టుకోవడంతో నీటిలో మునిగి చనిపోయాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.రాజు మృతితో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## భువనగిరి కలెక్టరే ట్లో ప్రజా వాణి



**సికే న్యూస్ నవంబర్ 4 యాదగిరిగుట్ట (మధు )**భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యలయ సుమా వేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని నర్వహిం చారు. అర్జీదారులు ఒక్కొక్కరిగా వచ్చి తమ సమస్యలను లిఖితపూర్వకంగా అధికారులకు అందజేస్తున్నారు. అదష నల్ కలెక్టర్ కే. గంగాధర్ , జడ్పి సిఈవో శోభారాణి. కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ గౌడ్ దరఖాస్తుల ను స్వీకరిస్తున్నారు.

## పార్క్ చేసిన బైక్ లే అతని టార్గెట్

- 24 గంటల్లోనే కేసును చేదించిన పోలీసులు..
- నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం..



**సి కే న్యూస్ షాద్ నగర్ :నవంబర్ 4:**నకిలీ తాళం చెవిలతో పార్క్ చేసియున్న బైక్ లను దొంగిలించి జల్సాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు షాద్ నగర్ పోలీసులు. గత రెండు రోజుల క్రితం షాద్ నగర్ బస్సు స్టాండ్ లో బైక్ మిస్సింగ్ కేసులో పిర్యాదు దారుడు తోడేటి శ్రీకాంత్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు బైక్ దొంగని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు కొనిరెడ్డి వంశీ నందిగామ మండల రంగాపూర్ వాసిని అదుపులోకి తీసుకుని విచారించినా పోలీసులు ఆయన వద్దనుండి నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేస్తూ రిమాండ్ తరలించారు ఈ కేసు పిర్యాదు అందిన వెంటనే వేగంగా స్పందించిన షాద్ నగర్ పోలీసుల విచారణ అధికారిగా శరత్ కుమార్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ల బృందం మోహన్ కర్ణాకర్ జాకిర్ రాజ్ రఫీలు నిందితున్ని పట్టుకోవడంలో చాక చక్యంగా వ్యవహరిస్తూ తమదైనా శైలి దర్యాప్తులో కేసును చేదిస్తూ నిందితుణ్ణి పట్టుకుని రిమాండ్కు తరలించారు. పై కేసుని కేవలం 24గంటల వ్యవదిలోనే కేసు ను చెందించిన పోలీసులను ఉన్నతధికారులు అభినందిస్తూ తగు రివార్డు లోతో సత్కరించారు..

## 9న గిరిజన సమాఖ్య జిల్లా మహాసభ.

- అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలి.
- గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి.
- గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 04,** ఏండ్లు గడుస్తున్నప్పటికీ అభివృద్ధికి, సంక్షేమానికి నోచుకోని గిరిజన తెగలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సమాఖ్య (టిజిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం టిజిఎస్ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 35 లక్షలకు పైగా గిరిజనులు నివసిస్తున్నారని, వీరిని పాలకులు కేవలం ఓటు బ్యాంకుగానే వినియోగించుకొని, గద్దెనెక్కందే తడవుగా గాలికి వదిలివేస్తున్నారని అన్నారు. గిరిజన తండాలు, గూడేల అభివృద్ధికోసం విడుదల చేస్తున్న సబ్ ప్లాన్ నిధులు మళ్ళించుకొని మొండిచేయి చూపిస్తున్నారని విమర్శించారు. గిరిజనులకు ఏర్పాటు చేసిన చట్టాలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని, జనాభా ప్రాతిపదికన గిరిజనులకు అందాల్సిన ఫలాలు అందడంలేదన్నారు. జనాభా ప్రాతిపదికన పది శాతం రిజర్వేషన్ కల్పించాలని, బడ్జెట్టులో కేటాయింపులు పెంచి పూర్తిస్థాయిలో అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, ఐటిడిఏని బలోపేతం చేయాలనీ డిమాండ్ చేశారు. నవంబర్ 9న జరిగే జిల్లా మహాసభలో సమస్యలపై చర్చి పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు భూక్యా పద్మవతి, భూక్య దస్రు, జర్పుల ఉపేందర్, వెంకట్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నిర్మాణాత్మక శక్తిగా ఎదుగుతాం, ప్రత్యామ్నాయంగా తయారవుతాం

**టీఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ**



**సికె న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4,**తెలంగాణలో 33 జిల్లాలలో పార్టీని బలోపేతం చేస్తామని, 10 ఉమ్మడి జిల్లాలలో గ్రామస్థాయి నుండి, మండల స్థాయి నుండి, జిల్లా స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని చేపడతామని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు. తెలంగాణ రక్షణ సమితి పార్టీ ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, ఏ పార్టీకి అనుకూలం కాదని, ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తుందని, తెలంగాణ ప్రజల ఆశలు ఆశయాలే ముఖ్య లక్ష్మని నరాల సత్యనారాయణ తెలియజేశారు. ఆరో తారీకు నుండి నవంబర్ 30 వరకు హైదరాబాదులో పార్టీ నిర్మాణాన్ని చేపడుతున్నామని, అదేవిధంగా చేరికల ప్రక్రియను కూడా చేపడుతున్నామని నరాల సత్యనారాయణ తెలియజేశారు
తెలంగాణలో ఎమ్మెల్యేలుగా గెలవాలని, ఎంపీలుగా గెలవాలని, ప్రజల పక్షాన పోరాడాలని ప్రయత్నం చేస్తున్నామని నరాల సత్యనారాయణ తెలియజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓ బి సి, మైనారిటీలను కలుపుకొని పోతామని, 40% మంది మహిళలకు టిక్కెట్లు కేటాయిస్తామని, ఉద్యమకారులకు, బీసీలకు అత్యధిక సీట్లు కేటాయిస్తామని తెలియజేశారు
ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక సభ్యులు ఇటికాల మాధవి, మాలోతు సువర్ణ, మల్లు స్వరూప తదితరులు పాల్గొన్నారు

## ఫరూక్ నగర్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళం

**నవీన్ రెడ్డి దాతృత్వం...లక్ష రూపాయల విరాళం**

**అది గుడైన, బడైనా నేను మాత్రం ప్రజల వెంటే**

**డబ్బులు వస్తాయి పోతాయి కానీ ప్రజల గుండెల్లో స్థానం మాత్రం పదిలం**

**కార్తీక మాసం లో దానం కోటి జన్మల పుణ్యఫలం**

**సి కే న్యూస్ షాద్ నగర్ :నవంబర్ 4:**సంపాదించిన డబ్బునంత ఇనుప పెట్టెలో దాచి పెట్టుకునే వాళ్ళనే చూసాం కానీ అన్నా మీ అవసరం ఉంది అని అడగ్గానే లక్షల్లో విరాళం ఇస్తున్న ఏకైక వ్యక్తి, షాద్ నగర్ నియోజక వర్గానికే మణి మాణిక్యం లాంటి వ్యక్తి మా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అని జానంపేట ప్రజలు అత్యంత సంతోష పడుతున్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జానంపేటలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి లక్ష రూపాయల విరాళం తో పాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ మహోత్సవంలో జరుగు పూజాదికాల ఖర్చులు కూడా భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ పిల్లి శేఖర్, గంధం ఆనంద్,బిక్ష పతి, చెరుకు శివ, లక్ష్మి నరసింహ, మెడిగ వీరేష్, కుడుముల శివ, ఎన్. మహేష్, సుశాంత్, శివరాజ్, వెంకటేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.



## కే యు అథ్లెటిక్స్ లో ప్రియదర్శిని విద్యార్థుల ప్రతిభ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 04,**
ఈ నెల 2, 3 తేదీల్లో ఖమ్మం నగరం లోని సర్దార్ పటేల్ స్టేడియం లో జరిగిన కాకతీయ యూనిర్సిటీ అథ్లెటిక్స్ పోటీలో తమ విద్యార్ధులు పలు విభాగాల్లో రెండు బంగారు , ఒక రజత పతాకాన్ని సాధించినట్లు ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ 500 మీటర్ల , 1500 మీటర్ల పరుగు పందెం , రెండు విభాగంల లో బంగారు పతకం సాదించగా, బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ ప్రేమ్ కుమార్ 10 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించినట్లు కళాశాల డైరెక్టర్ శ్రీ రామనేని చలపతిరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా తెలిపారు . ఈ సందర్భముగా సోమవారం సాయంత్రం కళాశాల ఆవరణలో అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పి.డి కాశిమల్ల రమేష్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లగొండకు తరలిన మాదిగ దండోరా నాయకులు

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూర్ యం మండలం నుండి ఉమ్మడి నల్లకగొండ జిల్లా లో (ఎం ఆర్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారు ముఖ్య అతిథిగా జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి మాదిగల ధర్మయుద్ధ స్కన్నాహాక సదస్సుకు
ఆత్మకూర్ (యం) మండలం నుండి యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో తరలి వెళ్లడం జరిగింది. యస్సి వర్గీకరణ అమలు చేయకపోవడం వలన మాదిగలు, ఉపకులాలు భర్తీ అవుతున్న ఉద్యోగాల్లో, విద్య అవకాశాల్లో నష్ట పోతున్నాం అని యస్సీ వర్గీకరణ అయ్యేదాక పోరాటం కొనసాగిస్తాం అని అన్నారు.సభకు తరలి వెళ్లిన వారిలో యం యస్ పీ, యం ఆర్ పీ యస్, యం ఎస్ ఎఫ్ నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మందుల లింగ స్వామి మాదిగ, పందుల భిక్షపతి మాదిగ, గజ్జెల్లి పవన్ మాదిగ, జన్నాపాల శేఖర్ మాదిగ, కొమ్ము మత్స్యగిరి మాదిగ, కానుకుంట్ల నవీన్ మాదిగ, కొమ్ము రాజు మాదిగ, గజ్జెల్లి పెద్ద కిష్టయ్యమాదిగ,మేడి స్వామి మాదిగ,కదిరే సాయి వినయ్ మాదిగ, గజ్జెల్లి మధు మాదిగ, గడ్డం గణేష్ చిందు తదితరులు ఉన్నారు.



CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

# కెనడా పొగరుకు పెద్ద మందు వేయాల్సిందే

తమ దేశ భద్రతకు.. సార్వభౌమాధికారానికి.. దేశ ప్రయోజనాలకు భంగం వాటిల్లితే ఎదుటోడు ఎవడన్న విషయాన్ని పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించే వారి విషయంలో ఒక్క అమెరికానే కాదు.. ప్రపంచంలోని చాలా దేశాలు అస్సలు ఉపేక్షించవు. చివరకు చిన్న దేశాలు సైతం ఎగిరెగిరి పడుతుంటాయి. ఇలాంటప్పుడు ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ మరింత దూకుడు ప్రదర్శించాల్సిన అవసరం ఉంది కదా? అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న ధోరణి సరికాదన్న భావన వ్యక్తమవుతోంది.

తప్పు చేయకున్నా.. తప్పు చేసినట్లుగా బిల్డప్ లు ఉన్న కెనడాకు ముకుతాడు వేయాల్సిన అవసరం ఉంది. అసలు భారత్ ను ముక్కలు చేయాలన్న నినాదంతో ఉండే సంస్థల విషయంలో కెనడా ఎందుకు చర్యలు తీసుకోదు? ఇలాంటి తీరును ముందు ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. భారత సార్వభౌమాధికారానికి సవాలుగా మారుతున్న ఇలాంటి శక్తుల విషయంలో దూకుడుగా ఎందుకు వ్యవహరించకూడదు?ఇప్పటికే ఖలిస్థానీ సానుభూతిపరులకు పెద్దపీట వేస్తున్న కెనడా తీరును అంతర్జాతీయంగా ఎందుకు ప్రశ్నించకూడదు. ఇలాంటి శక్తులను ఎందుకు ఆదరించాలి? భారత్ పాత్ర లేకున్నా ఖలిస్థానీ నేత నిజ్జర్ ను ఎవరో హత్య చేస్తే దానిని భారత్ ఖాతాలో వేయటం.. దౌత్య సిబ్బందిపై నేరారోపణ చేయటం.. వారిపై చర్యలు తీసుకునే షాకింగ్ చర్యలకు తెర తీయటం లాంటి పనులు చేపట్టిన కెనడా.. ఇటీవల దేశ హోం మంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేయటం తెలిసిందే.కెనడా మంత్రి ఒకరు కేంద్ర మంత్రి అమిత్ షాపై అసంబద్ధ ఆరోపణలు చేసిన నేపథ్యంలో దానిని భారత్ తీవ్రంగా ఖండించటమే కాదు.. కెనడా హైకమిషనర్ ప్రతినిధిని పిలిపించి తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. కెనడా అధికారికి సమన్లు జారీ చేశారు. అయితే.. ఈ చర్యలు కెనడా లాంటి మొద్దు శరీరం ఉన్న ట్రూడో ప్రభుత్వాన్ని కదిలిస్తుందా? అన్నది ప్రశ్న. ఒక ప్రజాస్వామ్య దేశానికి చెందిన హోం మంత్రి మీద తీవ్ర ఆరోపణలు చేసే వేళ.. ఆధారాల్లేకుండా మాట్లాడటానికి మించిన దుర్మార్గం ఏముంటుంది? ఇప్పటికే పలుమార్లు లక్ష్మణ రేఖ దాటుతున్న కెనడాకు ముకుతాడు వేయాల్సింది. గతంలో మాదిరి కాదని.. ఏమన్నా చూస్తూ ఊరుకునే ధోరణి భారత్ కు లేదన్న విషయంతో పాటు.. దేశ ప్రయోజనాల్ని దెబ్బ తీసే ఎలాంటి చర్యలకైనా ఖరీదైన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్న విషయాన్ని కెనడాకుఅర్థమయ్యేలా చెప్పటం చాలా అవసరమని చెప్పాలి. మరి.. మోదీ సర్కారు ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

# ‘చక్కని గుండె’ కోసం అమెరికా హార్ట్ అసోసియేషన్ సూచిస్తున్న ఆహారం

## గుండె జబ్బుల విషయంలో ఆహారం కీలక పాత్ర

## కొన్ని రకాల ఆహారంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ ముప్పు

## నాలుగు రకాల డైట్ నమూనాలను వెల్లడించిన యూఎస్ సంస్థ



తీసుకునే ఆహారం, జీవనశైలి గుండెపై ఎంతో ప్రభావం చూపిస్తాయి. నేడు గుండె జబ్బులు పెరిగిపోవడానికి ఆహారం విషయంలో సరైన నియమాలు పాటించకపోవడం ప్రధాన కారణం కాగా, సరైన నిద్ర లేకుండా, శారీరక వ్యాయామం లేని జీవన విధానం కూడా ప్రభావం చూపిస్తోంది. మరి ఈ క్రమంలో గుండెకు హాని చేయని ఆహారం ఏది? అన్న సందేహం ఎక్కువ మందికి వస్తుంటుంది. ఎందుకంటే ఆహారం విషయంలో ఒక్కొక్కరు ఒక్కో రకంగా చెబుతుండడంతో పెద్ద అయోమయం నెలకొంది. అందుకే అమెరికన్ హార్ట్ అసోసియేషన్ గుండె జబ్బుల రిస్క్ ను తగ్గించే పలు రకాల డైట్ వివరాలను విడుదల చేసింది.

**ఆహారం పాత్ర**

గుండె జబ్బుల విషయంలో ఆహారం పాత్ర కచ్చితంగా ఉంటుంది. మనం తీసుకునే ఆహారం రక్తపోటు నియంత్రణపై ప్రభావం చూపిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. ఈ రెండూ గుండె జబ్బులకు కారణమయ్యే పెద్ద సమస్యలు. కనుక రక్తపోటు, కొలెస్ట్రాల్ ను పెంచని ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

**డాష్ డైట్**

డాష్ అంటే.. డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్. రక్తపోటును నియంత్రణలో ఉంచేందుకు రూపొందించిన ఆహార నమూనా ఇది. ఉప్పు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలను తీసుకోవాలి. పాల ఉత్పత్తులు తీసుకోవచ్చు కానీ తక్కువ ఫ్యాట్ ఉండేవి ఎంపిక చేసుకోవాలి. లీన్ ప్రొటీన్ తీసుకోవాలి.

**పెస్కాటేరియన్ డైట్**

ఇది శాకాహారం. పండ్లు, కూరగాయలు, నట్స్, సీడ్స్, తృణ ధాన్యాలు, డైరీ ఉత్పత్తులను ఈ ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. మీట్, చికెన్ కు దూరంగా ఉండాలి. కావాలంటే చేపలను తీసుకోవచ్చు.

**మెడిటెర్రానియన్ డైట్**

ఇది మంచి సమతులాహారం. ఆరోగ్యకరమైన ఆహారంగా దీనికి గుర్తింపు కూడా లభించింది. మొక్కల ఆధారిత ఆహారం ఇది. తృణ ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, నట్స్, మూలికలు, దినుసులు, పప్పు ధాన్యాలను ఇందులో భాగంగా తీసుకోవాలి. యుగర్ట్, చీజ్, చికెన్, గుడ్లను పరిమితంగా తీసుకోవచ్చు.

**లాక్టో ఓవో వెజిటేరియన్ డైట్**

మొక్కల ఆధారిత ఆహారానికితోడు డైరీ ఉత్పత్తులు, గుడ్లను ఇందులో తీసుకోవచ్చు. గుడ్లు మినహా చికెన్, చేపలు, మీట్ ను కూడా తీసుకోకూడదు.

# డయాబెటిస్ ఉన్న వారు పుచ్చకాయ తినొచ్చా..?

## పుచ్చకాయలో గ్లైసిమిక్ ఇండెక్స్ కొంచెం ఎక్కువే

## అయినా 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్

## విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ, కేలరీలు తక్కువ

## మోస్తరుగా తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు





వేసవిలో ఎక్కువ మంది ఇష్టంగా తినే పండ్లలో పుచ్చకాయ కూడా (వాటర్ మెలాన్) ఒకటి. రుచితో పాటు అధిక శాతం నీరు ఉండే పుచ్చకాయ పోషకాల నిలయం. పుచ్చకాయలో సహజ చక్కెర పరిమాణం అధికంగా ఉంటుంది. దీంతో దీన్ని డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న వారు తినొచ్చా? అన్న సందేహం వస్తుంటుంది. దీనికి నిపుణులు పరిమితంగా తినొచ్చని సూచిస్తున్నారు. వాటర్ మెలాన్ లో కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్ ఏ, సీ, ఫైబర్ ఉండడం అనుకూలం. లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కూడా లభిస్తుంది. ఇది కేన్సర్, గుండె జబ్బుల నుంచి రక్షణనిచ్చే యాంటీ ఆక్సిడెంట్. పుచ్చకాయలో 92 శాతం నీరే ఉంటుంది. మిగిలినది ఫైబర్. కనుక పండ్లలో ఇదొక మంచి ఎంపిక అవుతుంది. అధిక నీటి పరిమాణం వల్ల వేసవిలో శరీరంలో తగినంత నీటి పరిమాణం ఉండేందుకు ఈ పండు అనుకూలిస్తుంది. ఇందులో ఫొలేట్, పొటాషియం, ఫైటో కెమికల్స్, మినరల్స్ కూడా ఉంటాయి.

వాటర్ మెలాన్ గ్లైసిమిక్ ఇండెక్స్ 72. ప్రతీ పదార్థానికీ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంటే తిన్న తర్వాత ఎంత వేగంగా గ్లూకోజ్ గా మారిపోతుందన్నది ఈ ఇండెక్స్ చెబుతుంది. జీఐ 72 అంటే మోస్తరు నుంచి అధికం అని అర్థం. మధుమేహులు జీఐ తక్కువగా ఉన్నవి తీసుకుంటే మంచిది. మరి పుచ్చకాయలో జీఐ కొంచెం ఎక్కువగా ఉన్నందున తీసుకోవచ్చా? అన్న సందేహం తప్పకుండా వస్తుంది. కాకపోతే పుచ్చకాయలో 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్ అవ్వడం వల్ల, తిన్న వెంటనే అది గ్లూకోజ్ గా మారిపోదు. ఫైబర్ ఉండడం వల్ల నిదానంగానే రక్తంలోకి విడుదల అవుతుంది. అందుకని పరిమితంగా తీసుకోవడం మధుమేహులకూ మంచిదే.

# క్లోజప్ లో లెజెండ్ బ్యూటీ అందాలు చూపు తిప్పుకోనివ్వడం లేదు

రెయిన్ బో అనే తెలుగు సినిమా తో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ సోనాల్ చౌహాన్. ఈ అమ్మడు తెలుగు లో బాలకృష్ణకు జోడీగా లెజెండ్ చిత్రంలో నటించి సూపర్ హిట్ ను దక్కించుకుంది. ఆ తర్వాత కూడా పలు తెలుగు సినిమాల్లో నటించి సక్సెస్ లను దక్కించుకుంది. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో స్టార్ స్టేటస్ దక్కలేదు. హీరోయిన్ గా సోనాల్ చౌహాన్ పదిహేను సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది. సాధారణంగా ఇన్నాళ్లు కెరీర్ లో స్టార్ హీరోయిన్స్ మాత్రమే కొనసాగగలరు. కానీ ఈ అమ్మడు అందాల ఆరబోత తో పాటు వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్ ను చేసుకుంటూ ఉండటం వల్ల కెరీర్ కంటిన్యూ అవుతోంది. రెగ్యులర్ గా సోషల్ మీడియాలో ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటో షూట్స్ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ క్లీ వేజ్ షో చేసిన ఫోటో షూట్ ను షేర్ చేయడం జరిగింది. క్లోజప్ లో సోనాల్ చౌహాన్ యొక్క అందాలను చూస్తూ ఉంటే చూపు తిప్పుకోవడం కూడా సాధ్యం అవ్వడం లేదు అంటూ కామెంట్స్ వస్తున్నాయి. వయసు పెరిగిన కొద్ది మరింత అందంగా కనిపిస్తున్న ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటో షూట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇదే రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే ముందు ముందు మళ్లీ హీరోయిన్ గా బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయని కామెంట్స్ వస్తున్నాయి.



## సినిమాతో ప్రేమ.. షూటింగ్స్ తో డేటింగ్..
# బేబమ్మ సూపరమ్మా..?

ఉప్పెన బేబమ్మ ఈ మధ్య కాస్త డల్ అయినట్టు కనిపిస్తుంది. ఒక్క సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా ఎద్గిన అమ్మడు వరుస ఛాన్స్ లు అందుకున్నా కథల ఎంపిక లోపం వల్ల సినిమాలు ఫెయిల్ అవుతూ వచ్చాయి. నిజాన్ని త్వరగానే గుర్తించిన అమ్మడు ఇప్పుడు స్టోరీ సెలక్షన్ మీద ఎక్కువ ఫోకస్ చేస్తుంది. రీసెంట్ గా నాగ చైతన్య కస్టడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి శెట్టి ఆ సినిమాతో హిట్ కొడుతుందని అనుకుంటే అది కాస్త యావరేజ్ గా నిలిచింది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ టైం లో లవ్ డేటింగ్ లాంటి విషయాల మీద ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది అమ్మడు. ప్రేమ స్వచ్ఛమైనది కానీ తను ఇప్పటివరకు అమ్మా నాన్న ప్రేమని తప్ప మరే ప్రేమ చూడలేదని అంటుంది. తనకు కాలేజ్ డేస్ లో బోలెడన్ని లవ్ లెటర్స్ వచ్చాయని కాని తనకు మాత్రం ఎలాంటి ఫీలింగ్ కలగలేదని అంటుంది. ప్రస్తుతం కృతి శెట్టి ఎవరినైనా ప్రేమిస్తుందా అన్న ప్రశ్న అడిగితే నేను అమ్మానాన్నలను ప్రేమిస్తున్నా అంటూ తెలివైన ఆన్సర్ ఇస్తుంది. అంతేకాదు సినిమాలతో ప్రేమ.. షూటింగ్స్ తో డేటింగ్ అంటూ కామెడీ చేస్తుంది. ప్రస్తుతానికి సినిమాలే తనకు ఇంపార్టెంట్ అని మిగతా విషయాన్ని తర్వాత అంటుంది. బేబమ్మ గా తెలుగు ప్రేక్షకులను అలరించిన కృతి శెట్టి వరుస సినిమాలు చేస్తున్నా కమర్షియల్ హిట్లు మాత్రం కొట్టట్లేదు. అందుకే ఇప్పుడు వచ్చిన ప్రతి ఛాన్స్ చేయకుండా కేవలం సెలెక్టెడ్ సినిమాలనే చేస్తూ వస్తుంది.

నాగ చైతన్య కస్టడీ కూడా వచ్చేసింది. ఇక నెక్స్ట్ అమ్మడు శర్వానంద్ సినిమాపై హోప్స్ పెట్టుకుంది.



# వైట్ డ్రెస్ లో మెరిసిన బాహుబలి మనోహరి

బాహుబలి సినిమాలోని మనోహరి పాటలో కనిపించి ఆకట్టుకున్న ముద్దుగుమ్మ నోరా ఫతేహి. ఈ అమ్మడు ఆకట్టుకునే అందంతో పాటు అద్భుతమైన డాన్స్ తో ఆ పాటలో మైమరపించింది. ప్రస్తుతం ఈ అమ్మడు కెరీర్ లో ఫుల్ బిజీగా ఉంది. ఎంత బిజీగా ఉన్నా కూడా సోషల్ మీడియాలో ఈ అమ్మడి యొక్క సందడి కంటిన్యూ అవుతూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు ఒక ఈవెంట్ లో పాల్గొన్న సందర్భంగా ఇలా మీడియాకు కనిపించింది. వైట్ డ్రెస్ లో ఈ అమ్మడిని చూసిన వారు అంతా కూడా వావ్ అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆకట్టుకునే రూపంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. స్కిన్ షో చేస్తూ చేసిన ఫోటో షూట్స్ కి ఏ స్థాయిలో రెస్పాన్స్ దక్కుతుందో అదే స్థాయిలో ఈ అమ్మడి యొక్క ఈ ఫోటోలకు కూడా రెస్పాన్స్ దక్కింది. సోషల్ మీడియాలో నోరా ఫతేహి యొక్క వైట్ డ్రెస్ అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

ఈ స్థాయిలో అందాల ఆరబోత చేస్తే ముందు ముందు మరిన్ని సినిమాల్లో మరియు ఐటం సాంగ్స్ లో నటించే అవకాశాలు దక్కించుకుంటుందంటూ నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రియాల్టీ షో ల యొక్క జడ్జ్ గా.. నటిగా.. మోడల్ గా మరియు డాన్సర్ గా ఇలా మల్టీ ట్యాలెంటెడ్ అనిపించుకున్న ఈ అమ్మడు అందాల విషయంలో స్టార్ హీరోయిన్స్ కి ఏమాత్రం తీసిపోవడం లేదు.





శ్రియ శరణ్ అద్భుతమైన

# పొట్టి నిక్కర్ లో అందాల రకుల్

టాలీవుడ్ లో ఒకానొక సమయంలో మహేష్ బాబు సినిమాకు కూడా డేట్లు ఇవ్వలేనంత బిజీగా సినిమాలు చేసిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. టాలీవుడ్ లోని దాదాపు అందరు స్టార్ హీరోలతో సినిమాలు చేసిన హీరోయిన్ గా నిలిచిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ ఈ మధ్య కాలంలో కాస్త కెరీర్ పరంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటుంది. తెలుగు మరియు తమిళంలో ఆశించిన స్థాయిలో సక్సెస్ లను దక్కించుకోలేక పోతున్న రకుల్ ప్రీత్ సింగ్ ఆ మధ్య హిందీలో వరుసగా ఆఫర్లు దక్కించుకుంది. ఒకానొక సమయంలో ఏడాదిలో అయిదు ఆరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఆ సినిమాల్లో ఎక్కువ శాతం నిరాశ పరిచాయి. దాంతో అక్కడ కూడా ఆఫర్లు తగ్గాయి.

హిందీ మరియు సౌత్ లో ఆఫర్ల కోసం ఈ అమ్మడు ప్రయత్నాలు చేస్తోంది. అందాల ఆరబోత విషయంలో ఈ అమ్మడు జోరు మరింత పెంచింది. కెరీర్ ఆరంభంలో కంటే ఇప్పుడు మరింత అందంగా కనిపిస్తూ ఉంది. ఇదే రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే కచ్చితంగా మళ్లీ తెలుగు లో ఈ అమ్మడు బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయంటూ కామెంట్స్ వస్తున్నాయి.

తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ యొక్క ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పొట్టి నిక్కర్ లో నడుము అందాన్ని చూపిస్తూ... థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ ఉన్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే రూపంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. కనుక ఇదే రేంజ్ లో అందాలను చూపిస్తే మళ్లీ ఏదో విధంగా ఇండస్ట్రీలో రకుల్ బిజీ అవ్వడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

